నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం, 31 జనవరి, 2024 | పేజీలు - 4

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



వివరాలు 3లో



సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు

2లో



# కృషిచేయాలి

రాష్ట్ర అబ్కారీ,సాంస్కృతిక,పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేయాలనీ రాష్ట్ర ఆబ్కారీ,సాంస్కృతిక పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ పట్టణంలో ని ఎస్.జే.ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో నీటి పారుదల,మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్,ప్రోహిబిషన్, ఎక్సైజ్,అటవీ శాఖ,విద్యుత్, విద్యా శాఖ, వైద్య శాఖ,గనులు,భూగర్భ ఖనిజాలు, వ్యవసాయ వంటి దాదాపు అన్ని శాఖలపై సభలో చర్చించారు. అన్ని శాఖలపై చర్చ జరగటం పట్ల సభ్యులు హర్షం ప్రకటించారు.

*- నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్*





- నిర్లక్ష్యపు నీడలో మన్నెవారి పల్లి ప్రభుత్వ పాఠశాల....
- సంబంధిత జిల్లా అధికారుల తప్పిదమా.,..
  లేదా హెచ్ఎం నిర్లక్ష్యమా....

2లో

## తెలంగాణలో సీఎం ఎవరో.. తెలియని పరిస్థితి





గత ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం రెండు నెలలు కావచ్చిన పాఠశాల ఆవరణలో మాజీ సీఎం, మాజీ మంత్రి, మాజీ గవర్నర్‌ల పేర్లు నేటి వరకు దర్శనం ఇవ్వడం పట్ల క్షేత్రస్థాయిలో సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా.... లేదా ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యమా..... అని పాఠశాలకు వచ్చిన గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

*- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్*

# సర్వతో ముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి

**(నేటి ఫోకస్ న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 30):** సర్వతోముఖాభివృద్ధికి జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజాప్రతినిధులు కృషి చేయాలనీ రాష్ట్ర ఆబ్కారీ,సాంస్కృతిక పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. మంగళవారం ఉదయం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎస్.జే.ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో నీటి పారుదల,మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్,ప్రోహిబిషన్, ఎక్సైజ్,అటవీ శాఖ,విద్యుత్, విద్యా శాఖ, వైద్య శాఖ,గనులు,భూగర్భ ఖనిజాలు,వ్యవసాయ వంటి దాదాపు అన్ని శాఖలపై సభలో చర్చించారు. అన్ని శాఖల పై చర్చ జరగటం పట్ల సభ్యులు హర్షం ప్రకటించారు. విద్యా శాఖపై చర్చ సందర్భంగా మంత్రి కీలక సూచనలు చేశారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో అయిన ప్రైవేట్ పాఠశాలలో నాణ్యమైన విద్య అందటం లేదన్నారు.జిల్లా యంత్రాంగం,ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి గ్రామానికో గురుకుల పాటశాల స్థాయి విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందించవచ్చన్నారు. ప్రజాప్రతినిధులకు వచ్చే నిధులు, కలెక్టర్ నుండి కొంత నిధులు మిగిలినవి చందా వసూలు చేసి ప్రతి గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 6 నుండి 9 గంటలు సాయంత్రం 4.00 నుండి 7 వరకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు అదనంగా ప్రైవేటుగా ఉపాధ్యాయులను నియమించి శారీరక వ్యాయామం, విద్యా ను ఒక క్రమ ప్రకారం అందిస్తే ప్రతి గ్రామానికి ఒక గురుకుల పాటశాల స్థాయి విద్యను అందించవచ్చు అన్నారు.విద్యా వైద్యానికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

విద్యుత్ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన్ననూర్ నుండి వట్వర్లపల్లి వరకు ఉన్న విద్యుత్ కేబుల్ వెలాడుతు చాలాచోట్ల విద్యుత్ తీగలు తెలిపోయి షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదాలు జరుగుతున్నదని అచ్చంపేట శాసన సభ్యులు సభా దృష్టికి తెచ్చినందున కొత్తగా కేబుల్ మార్చుడానికి ఎంత నిధులు అవసరమౌతాయి అనేది ప్రతిపాదనలు పంపించాలని అధికారిని ఆదేశించారు.గత 5-6 సంవత్సరాల్లో మంజూరు అయిన విద్యుత్ సబ్ స్టేషన్లు,ఇప్పటి వరకు పూర్తి అయిన వాటి వివరాలు, వ్యవసాయ బోరు బావులకు రైతులు కట్టిన డి డి లు ఎన్ని, ఎన్నింటికి కనెక్షన్లు ఇవ్వడం జరిగింది పెండింగ్ వివరాలు, గ్రామాల్లో ఇళ్ళ పై నుండి వెళుతున్న విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్చవలసినవి ఎన్ని వాటికి నిధులు ఎంత కావాలి అనేది పూర్తి వివరాలు పెన్ డ్రైవ్ ప్రజాప్రతినిధులు అందరికీ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వారం తర్వాత విద్యుత్ శాఖ పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్ వంటి కీలక శాఖల పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాల్సి ఉంటుందన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సుల సౌకర్యం కల్పించాలని విద్యార్థులు పాఠశాలకు వెల్లడానికి అవాంతరాలు లేకుండా చూడాలని రోడ్డు రవాణా శాఖ అధికారిని సూచించారు.సభ సజావుగా జరగటం, దాదాపు అన్ని శాఖల పై చర్చ జరగటం అభినందనీయం అని అన్నారు.అచ్చంపేట శాసన సభ్యులు డా.వంశీ కృష్ణ పలు శాఖల పై ప్రశ్నలను లేవనెత్తి పరిష్కారాలు చూపించారు.విద్యుత్ శాఖ చర్చ సందర్భంగా మన్ననుర్ నుండి వట్వర్లపల్లి వరకు విద్యుత్ కేబుల్ వేళ్ళాడుతూ ఉండటం, అచ్చంపేట నుండి మద్దిమాడుగు వరకు ఒకే లైన్ పై 5 సబ్ స్టేషన్లు ఉండటం తద్వారా మద్దిమడుగు కు లో ఓల్టేజ్ ఏర్పడటం జరుగుతుంది అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో ఇళ్ళ పై నుండి విద్యుత్ తీగలు వెళుతున్న వాటిని మార్చుడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎస్. ఈ విద్యుత్ శాఖను సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటిల్లో 200



యూనిట్ల వరకు వినియోగదారులకు ఉచిత విద్యుత్తు పథకాన్ని వంద రోజుల్లో ఖచ్చితంగా అమలు చేస్తామని తెలియజేశారు.ఎక్సైజ్ శాఖ చర్చ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను క్రమంగా నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కిరణం షాపుల్లో సైతం బెల్ట్ షాప్ నడుస్తుందని దానితో పాటు హైదరాబాద్ నుండి మాదక ద్రవ్యాల సరఫరా అయి విద్యార్థులు,యువత బానిసలై తమ జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా నేరాల సంఖ్య పెరగడం, యాక్సిడెంట్లు అధికం కావడం వంటి అనర్థాలు జరుగుతున్నాయన్నారు. అందువల్ల గుడుంబా,మాదక ద్రవ్యాల సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారిని ఆదేశించారు.అటవీ శాఖ చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొడు భూముల్లో తరతరాలుగా సాగులో ఉన్న వారిని గుర్తించి అర్హులైన వారందరికీ హక్కు పత్రాలు జారీ చేయాలని, రాయవరం,క్యాంప్ రాయవరం వంటి ప్రాంతాల్లో అర్హత లేని వారికి ఇప్పటికే ఇచ్చి ఉంటే వాటిని రద్దు చేయాలని సూచించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ రాయవరం,క్యాంప్ రాయవరం ప్రాంతాల్లో అనర్హులకు ఎవరికి పోడు భూమి హక్కు పత్రాలు ఇవ్వలేదని చెప్పారు. ఆర్. ఒ.ఎఫ్.ఆర్ ప్రకారం ఇది నిరంతర ప్రక్రియ అని,ఎవరైనా సరైన ఆధారాలు చూపించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.విద్యా శాఖ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అమ్రాబాద్ మండలంలోని ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని దీనిని అధిగమించడానికి హైదరాబాద్ లేదా ఇతర ప్రాంతాల నుండి ప్రైవేట్ ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని వారికి అవసరమైన వసతి ఉచితంగా కల్పిస్తామని విద్యా శాఖ అధికారిని సూచించారు.ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వైస్ జడ్పి చైర్మన్ బాలాజీ సింగ్ పలు అంశాల పై ప్రశ్నలు సంధించారు.ఇరిగేషన్ శాఖకు సంబంధించి రైతుల నుండి భూసేకరణ చేసిన టోకెన్లు రూ. 37 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, ఇంకా సర్వే చేయాల్సినవి సైతం చాలా ఉందని సభా దృష్టికి తీసుకొచ్చారు.37 కోట్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.మిషన్ భగీరథ పై మాట్లాడుతూ రానున్న వేసవి కాలానికి అనుగుణంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కెడెక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి తాగు నీటి సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు.ఎక్సైజ్ శాఖ సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడుంబా అమ్ముతూ,బెల్లం అమ్ముతూ పట్టుకున్న వారిని అరికట్టి వారికి ఉపాధి కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

చౌకధర దుకాణాలు లేనిచోట కొత్తగా చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.సర్వసభ్య సమావేశంలో జడ్పీటిసి,ఎంపిపి సభ్యులు అధికారులకు పలు ప్రశ్నలు అడిగారు.పదర మండల జడ్పిటిసి సభ్యులు రాంబాబు మాట్లాడుతూ తమ మండల పరిధిలో నెట్వర్క్ లేనందున గిరిజనులు మొబైల్ వాడలేకపోతున్నరని అక్కడ సెల్ టవర్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని అటవీ శాఖ అధికారిని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పదరా లోని జొత్య నాయక్ తాండ గ్రామ పంచాయతీ, చెన్నంపల్లి,పిల్లిగుండు ప్రాంతాల మహిళలువినియోగించుకొలేకపోతున్నరు అన్నారు.ఈ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేదని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.స్పందించిన అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ ఇటీవల జియో నెట్వర్క్ వారికి సెల్ టవర్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రాథమిక అనుమతి ఇవ్వడం జరిగిందని, నిబంధనల ప్రకారం అటవీ శాఖకు జమ చేయాల్సిన కొత్త డబ్బును జమ చేస్తే పూర్తిస్థాయి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ భారత్ సంచార నిగం వారు సైతం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకుంటే వారికి సైతం సెల్ టవర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. నాగర్ కర్నూల్ జడ్పీటిసి శ్రీశైలం, తిమ్మజిపేట జడ్పీటిసి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ లో సర్పంచులు పనులు పూర్తి చేసినప్పటికీ నీ అధికారులు ఇప్పుడు ఏం.బి రికార్డులు చేయడం లేదని సభా దృష్టికి తీసుకొచ్చారు. మన ఊరు మన బడి కింద చేసిన పనులకు సైతం బిల్లులు చేయడం లేదని అన్నారు.కోడెరు మండలం జడ్పి హైస్కూల్ పాడుబడి పాములు వస్తున్నట్లు విద్యార్థులు భయపడుతున్నారని మన ఊరు మనబడి కింద వెంటనే పనులు చేపట్టాలని కోరారు.తిమ్మజిపెట డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కు భూసేకరణ చేపట్టి పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అగ్రిమెంట్ చేసుకొని పనులు పూర్తి చేసిన వాటికి వెంటనే ఎంబి పూర్తి చేసి బిల్లులు ట్రేజరికి పంపించాలని పంచాయతీరాజ్ ఇంజనీరు కు ఆదేశించారు. కొల్లాపూర్ జడ్పీటిసి సభ్యులు మాట్లాడుతూ ముక్కిడిగుండం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ తొలగించి తాగు నీరు లేకుండా చేశారని సభా దృష్టికి తీసుకొచ్చారు.


స్పందించిన మిషన్ భగీరథ అధికారి అక్కడ వంతెన నిర్మాణం చేస్తాము అంటే తొలగించమని, కానీ వంతెన నిర్మాణం జరగటం లేదు కాబట్టి రెండు రోజుల్లో పైప్ లైన్ పునరుద్ధరిస్తామని తెలియజేశారు. అచ్చంపేట జడ్పీటిసి మంత్రియా నాయక్ మాట్లాడుతూ అచ్చంపేట ట్రైబల్ స్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారని,ప్రవేశాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాల్సిందిగా కోరితే ఇవ్వడం లేదని సభా దృష్టికి తెచ్చారు. అదేవిధంగా లంబాడీల పైన మాత్రమె గుడుంబా తయారు చేస్తున్నారని పి.డి.యాక్టు కేసులు పెడుతున్నారని అదే బెల్లం అమ్మే వారిని పాటించినా,కల్తీ కల్లు తయారు చేసిన వారి పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.లంబాడీలు ఉపాధి సైతం చూపించటం లేదని వివక్ష చూపించటం సరికాదని ఎక్సైజ్ శాఖ అధికారిని ప్రశ్నించారు. గిరివికాసం కింద అచ్చంపేట లో 32 బోరు బావులు మంజూరు అయితే కేవలం 8 బోర్లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్ ఇచ్చారని అదికూడా ఒక పొలం పై నుండి మరో పొలం లో ఉన్న రైతుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు కానీ దగ్గర ఉన్న బోరుకు ఇవ్వకుండా వివక్ష చూపించారని ఆరోపించారు.పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల రైతులకు మంజూరు అయిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్,80 స్తంభాలు అక్కడి విద్యుత్ శాఖ ఎ.ఈ అక్రమంగా కుమ్మర గ్రామానికి అమ్ముకున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని జడ్పీటిసి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన మంత్రి విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్,నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే.రాజేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జడ్పీటిసి సభ్యులు,ఎంపిపి లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సీఎం ఎవరో తెలియని పరిస్థితి..,?

- **నిర్లక్ష్యపు నీడలో మన్నెవారి పల్లి ప్రభుత్వ పాఠశాల....**
- **సంబంధిత జిల్లా అధికారుల తప్పిదమా..,..**

**లేదా హెచ్ఎం నిర్లక్ష్యమా....**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 30:** గత ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం రెండు నెలలు కావచ్చిన పాఠశాల ఆవరణలో మాజీ సీఎం, మాజీ మంత్రి, మాజీ గవర్నర్ ల పేర్లు నేటి వరకు దర్శనం ఇవ్వడం పట్ల క్షేత్రస్థాయిలో సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా.... లేదా ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యమా..... అని పాఠశాలకు వచ్చిన గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిత్యం విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వ నీకే సంబంధించిన పట్టికను బాటంగా కనిపిస్తున్న విద్యార్థులు నిజమే ఉండొచ్చని నీ సీఎం ఎవరు అంటే.... చంద్రశేఖర రావు అని చెప్పుకొస్తున్నారు. నూతన సీఎం రేవంత్ రెడ్డి పేరు మార్చిన అధికారుల తీరు ఏ విధంగా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం దీనికి అంతటికీ కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలోని అక్కడక్కడ మా జిల్లా పేరు దర్శనమిస్తున్నాయి.






# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి..




**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 30:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తొర్రూర్ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి అంజయ్య మాట్లాడుతూ విద్య అనేది వజ్రం లాంటిదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు చెడు అలవాటులకు పాల్పడకుండా కష్టపడి చదవి అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా స్థిరపడాలంటే చదువు అనేది చాలా ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ బి. అశోక్, డైరెక్టర్లు ఎం. సాగర్, బి. శ్రీను, సీనియర్ జర్నలిస్టు లకావత్ యాదగిరి నాయక్, అధ్యాపకులు శ్రీనివాస్, కృష్ణ, వెంకన్న, దివ్య, రజిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దారెల్లి రాజేశ్వరి

● రాష్ట్రస్థాయిలో 107వ ర్యాంకు సాధించిన దారెల్లి రాజేశ్వరి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన దారెల్లి రాజేశ్వరి సన్నాఫ్ దారెల్లి నాగేశ్వరరావు రాష్ట్రస్థాయిలో 107 వ ర్యాంకు సాధించింది.భద్రాద్రి జోన్ పరిధిలో మొదటి స్థానంలో నిలిచింది. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం గత డిసెంబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి ఈ ఏడాది ఆగస్టులో స్టాఫ్ నర్స్ పోస్టులకు పరీక్ష నిర్వహించింది.ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 వేల మంది హాజరయ్యారు.అనంతరం ఎలక్షన్ కోడ్ రావడంతో పోస్టింగ్ ఇవ్వడం నిలిచిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఫలితాలను విడుదల చేసి అభ్యర్థులు జాబితాను ప్రకటించింది పద్ధతిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో నిలిచిన ఈమెను మండలంలోని పలువురు ప్రశంసించారు ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం సాధించారు.దీనిని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని గ్రామం తరపున మరియు వారి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## అచ్చంపేటలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 30:** అచ్చంపేట పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతిపితకు నివాళు లర్పించారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలని ప్రతి ఒక్కరు ఆయన స్ఫూర్తి దాయకంతో, సూచనలు తప్పకుండా పాటించాలని అచ్చంపేట రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ డ్రైవర్లందరూ కూడా సమిష్టిగా ఈ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ, యూనియన్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉస్మాన్, జెంట్యాక్షన్ కమిటీ సభ్యుడు బురాన్, సంఘ సభ్యుడు అక్బర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొని బాపూజీకి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

## మార్తమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,ఎర్రుపాలెం జనవరి 30:**



ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మేకల మార్తమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకల రమేష్, ఈ కార్యక్రమంలో ఫ్రాన్సిస్, మహేష్ ,రవీంద్ర ,జానేష్, రజిని, సువర్ణ, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎస్సీ మోడల్ హై స్కూల్ విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 30 :** దశరథ మెమోరియల్ టాలెంట్ టెస్ట్ పోటీలలో మిర్యాలగూడ పట్టణం వాసవి నగర్లో గల ఎస్సీ మోడల్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం నందు 9వ తరగతి విద్యార్థిని జి.శ్రావణి తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. బహుమతులు తీసుకున్న విద్యార్థులను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి.ఎల్.ఆర్) అభినందించారు. ఈ సందర్భంగా విజేతకు పాఠశాల కరస్పాండెంట్ ఒరుగంటి శ్యాంసుందర్ విద్యార్థిని శ్రావణిని అభినందించారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి టాలెంట్ టెస్ట్ మరియు పోటీ పరీక్షల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని కోరుకుంటూ విద్యార్థినీ విద్యార్థులకు మా పాఠశాల నుంచి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అని అన్నారు.

## నిజాం షుగర్ ఫ్యాక్టరీ సిపార్సులా కమిటీ కో చైర్మన్‌గా దామోదర రాజానర్సింహా



**రాయికోడ్, ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా :** చెరుకు రైతులకు ఎంతో మేలు చేస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లాలో ఒక వెలుగు వెలిగిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటిదాకా మూతపడిన ఫ్యాక్టరీ పునఃప్రారంభం పై కాంగ్రెస్ ప్రభుత్వం సిపార్సులా కమిటీ ఏర్పాటు చేసింది ఈ కమిటీ లో సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం నుండి ప్రతినిధ్య వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా కో చైర్మన్ గా నియమితులయ్యారు ఫ్యాక్టరీ ప్రారంభం పై ఉమ్మడి మెదక్ జిల్లా రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట పై ఉంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు అందోల్ నియోజకవర్గం లో ఇంకా అభివృద్ధి పనులు చెప్పటాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు ఫోకస్ న్యూస్. పి. మధుకర్ రెడ్డి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 30:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై సీఎంతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి,సీనియర్ నాయకుడు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 30:** అహింస, సత్యా గ్రహం అనే ఆయుధంతో స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గం తోనే మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావాలని ఒక గొప్ప విలువలతో కూడిన ఉద్యమాన్ని నడిపి మనకి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన గొప్ప మహా నేత మన మహాత్మా గాంధీ, జనవరి 30 1948 సాయంత్రం 5.17 నిమిషాలకు బిర్లా నివాసంలోని ప్రార్థనా సమావేశ మందిరానికి వెళు తుండగా హత్యకు గురయ్యారు. వారి స్ఫూర్తి, వారి ఆలోచనలను భావితరాలకు చాటిచెప్పల్సిన బాధ్యత మన అందరి మీద ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీని నివాళులర్పించిన :ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 30**
అచ్చంపేట పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్ముడు సేవలను కొనియాడుతూ భారతదేశానికి స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన మహా నాయకుడు మాత్మ గాంధీ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారత వారికి స్వేచ్ఛ స్వతంత్రం



ప్రసాదించిన మహా నాయకుడు సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్,మను పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, వినోద్, రామనాథం, నాగేశ్వరరావు, లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## దశరథ మెమోరియల్ ఫౌండేషన్ కాంపిటీషన్ విజేతలకు బహుమతుల బహూకరణ

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 30 :** మిర్యాలగూడ పట్టణంలోని గౌట్ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన దశరథ మెమోరియల్ ఫౌండేషన్ వారి హరి కృష్ణ మెమోరియల్ అన్యూవల్ కాంపిటీషన్స్ లో విజేతలకు బహుమతులు అందజేసిన శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ దశరథ్ గారి పేరుతో ఇలా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల ప్రతిభలను గుర్తుస్తునందుకు నిర్వాహకుల అందరికీ పత్యేక అభినందనలు తెలియజేశారు. ఇలాగే ఈ ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు మెరుగైన విద్య నీ అందించే విధంగా కార్యక్రమాలు చేయాలని అలాంటి కార్యక్రమాలకు మా



సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్. అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పన్నీరు కృష్ణారెడ్డి

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) భామిని రఘుపతి జనవరి 30**
జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా శ్రీ పన్నీర్ కృష్ణారెడ్డి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య మరియు ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం నాడు సంఘ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకున్నారు. ఉపాధ్యాయ



సమస్యలు పరిష్కరిస్తూ నిరంతరం సంఘానికి నిస్వార్ధంగా కృషి చేస్తున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం జిల్లా అధ్యక్షులు అబ్దుల్లాతో సమన్వయం చేసుకుంటూ శ్రేయాశక్తుల కృషి చేయగలనని కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు సభ్యులు పి సుధాకర్ రెడ్డి మరియు గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి కాటేపల్లి జనార్దన్ రెడ్డి తమ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేశవులు పాల్గొన్నారు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## సీ.ఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 30 :**
మిర్యాలగూడ పట్టణం జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బీ.సీ కులగనన చేస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ పాలాభిషేకం



చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా కార్యదర్శి బంటు కవిత, మరియు మిర్యాలగూడ నియోజకవర్గం బీ.సీ సంఘం అధ్యక్షుడు సురేష్ యాదవ్, బీ.సీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, ప్రకాష్ నాయుడు, బిక్షాలు యాదవ్, జ్వాలా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 30**
అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్) ఎన్ ఎస్ యు వై జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎన్నికకు కృషిచేసిన నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల జడ్పిటిసి మత్రియా నాయక్,ఎన్ ఎస్ యు ఐ సభ్యులు లాలు నాయక్, అజయ్ యాదవ్, శంభు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొనకంచి రత్నకుమారి

**రాష్ట్రస్థాయిలో 67వ ర్యాంకు సాధించిన రత్నకుమారి**
**గోవిందపురం వాసులు కొమ్ము నాగరాజు,శ్రీలక్ష్మి,కొమ్ము గీతాంజలి**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 30:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజుల క్రితం ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కొనకంచి రత్నకుమారి రాష్ట్రస్థాయిలో 67 వ ర్యాంకు సాధించింది. భద్రాద్రి జోన్ పరిధిలో మొదటి స్థానంలో నిలిచింది. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం గత డిసెంబర్ లో నోటిఫికేషన్ విడుదల చేసి ఈ ఏడాది ఆగస్టులో స్టాఫ్ నర్స్ పోస్టులకు పరీక్ష నిర్వహించింది.ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 వేల మంది హాజరయ్యారు.అనంతరం ఎలక్షన్ కోడ్ రావడంతో పోస్టింగ్ ఇవ్వడం నిలిచిపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఫలితాలను విడుదల చేసి అభ్యర్థులు జాబితాను ప్రకటించింది. రత్నకుమారి గత 7 సంవత్సరాలుగా మహబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ నందు కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో నిలిచిన ఈమెను మండలంలోని పలువురు ప్రశంసించారు.అలాగే: గోవిందాపురం ఎల్ గ్రామం లో కొమ్ము నాగరాజు కొమ్ము శ్రీలక్ష్మి దంపతులకు. కొమ్ము గీతాంజలి నర్సింగ్ ఫలితాల్లో స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం సాధించారు.దీనిని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి అని గ్రామం తరపున మరియు వారి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే మా దృష్టికి తీసుకురండి

● అమ్రాబాద్ సిఐ ఆదిరెడ్డి

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 30:** సైబర్ నేరగాళ్లు మీ యొక్క మొబైల్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి మిమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని అమ్రాబాద్ సిఐ ఆదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచంపేట నియోజకవర్గ ప్రజలందరికీ పోలీసు శాఖా తరపు నుండి తెలియజేయునది ఏమనగా ఈ మధ్య



కాలంలో కొందరు ఆర్థిక మరియు సైబర్ నేరగాళ్లు మీ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరగాళ్లు మేము ముంబై , హైదరాబాద్ లేదా ఇతర పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ చేస్తున్నాం, మీ యొక్క పేరు మరియు మీ ఆధార్ నంబర్ వివరాలతో మా పోలీస్టేషన్ లో ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినదని భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయంపై మీకు ఎవరైనా సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తే సంబంధిత పోలీసులకు తెలుపాలన్నారు. వందల కోట్లు స్కామ్ చేసే నేరస్తులతో మీరు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధాలు కలిగి ఉన్నట్లుగా మాకు ఆధారాలు ఉన్నాయని లేదా కోర్టు నుండి వందల కోట్ల స్కాం చేసే పలానా నేరస్థుల పైన వారెంటు ( నోటీసు ) జారీ అయినది, అలాగే మీ మీద కూడా వారెంటు ( నోటీసు ) జారీ అయినది, అని చెప్పి ఒక నకిలీ పత్రం చూయించి ప్రజలని నమ్మిస్తారు. అప్పటికి ఫోన్ కాల్ స్వీకరించిన వ్యక్తి భయపడినట్లు అట్టి వ్యక్తులకు అనిపించకపోతే మీరు సామాజిక మాధ్యమాల ద్వారా వీడియో కాల్ ద్వారా మాకు మాట్లాడండి అని హెచ్చరిస్తారు. బాధితులు భయ భ్రాంతులకు గురి అయి ఫోన్ చేసిన వ్యక్తులకు డబ్బులు చెల్లించకుండా అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఓ టి పీ లు గానీ బ్యాంకు వివరాలు గాని అపరిచిత వ్యక్తులకు చెప్పకుండా వెంటనేల మీ సమీప పోలీస్టేషన్ లో లేదా 1930 నంబర్ కు సంప్రదించి తగిన సహాయం పొందగలరని తెలిపారు. ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని అన్నారు.